**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 51 | volume:: 1, Issue:51 | బుధవారం 17 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## కశ్మీర్‌లోకి దూసుకెళ్లిన తొలి గూడ్స్ రైలు



దేశ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తున్న సైన్యానికి అవసరమైన శీతాకాలపు సామాగ్రితో కూడిన తొలి గూడ్స్ రైలు కశ్మీర్ వరకు చేరింది. ఇది భారత రైల్వే చరిత్రలో ఒక కీలక ఘట్టంగా నిలిచింది. ఆర్మీకి అవసరమైన వస్తువులు మోసుకొచ్చిన ఈ కార్గో రైలు అనంతరం కశ్మీర్‌లో రైతులు పండించిన ఆపిల్స్ తోపాటు ఢిల్లీకి బయలుదేరింది. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే లింక్ అందుబాటులోకి రావడం వల్లే ఈ రవాణా సాధ్యమైందని భారత ఆర్మీ వెల్లడించింది. ఈ కార్గో రైలు మొత్తం 753 మెట్రిక్ టన్నుల శీతాకాలపు సామాగ్రితో అనంతనాగ్ వరకు చేరినట్లు తెలిపింది. ఈ ఘట్టాన్ని చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణించారు. హిమాలయాల కఠిన భౌగోళిక పరిస్థితుల్లో, ఆర్మీతో పాటు సాధారణ ప్రజలకు ఈ రవాణా మార్గం ఎంతో ఉపయోగకరమని ఆర్మీ పేర్కొంది. భారీ మంచు, కొండచరియలు విరిగిన కారణంగా రహదారులు మూసుకుపోయిన వేళ, ట్రక్కుల్లో నిలిచిపోయిన ఆపిల్స్ కుళ్లిపోతుండగా, ఈ రైలు సురక్షితంగా ఆపిల్స్‌ను గమ్యస్థానాలకు చేర్చిందని వివరించింది. ఈ రవాణా మార్గం ద్వారా ఆర్మీకి సరుకు సరఫరా వేగవంతం కావడంతో పాటు, కశ్మీర్ ప్రాంతానికి సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కొత్త అవకాశాలు నెలకొంటాయని ఆర్మీ అభిప్రాయపడింది. ఇదిలా ఉండగా, అనంతనాగ్ రైల్వే స్టేషన్ వద్ద ఆర్మీకి అవసరమైన శీతాకాల సామాగ్రిని దిగుమతి చేసిన తర్వాత, బుద్గాం వద్ద ఆపిల్స్‌ను లోడ్ చేశారు. అనంతరం సోమవారం ఉదయం జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి గూడ్స్ రైలును ఢిల్లీకి ఫ్లాగ్ ఆఫ్ చేశారు. ఆ తర్వాత ఆపిల్స్‌తో నిండి ఈ రైలు ఢిల్లీకి పయనమైంది.


# మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి

– రెండు కాళ్లు విరిగి అచేతన స్థితిలో ఉన్న వ్యక్తికి ముఖ్యమంత్రి చేయూత...



రోడ్డుపై వెళుతున్నప్పుడు ఒక వాహనం బలంగా ఢీ కొట్టడంలో రెండు కాళ్లు విరిగి అచేతన స్థితిలో ఉన్న వ్యక్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూతనందించారు. నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకున్నారు. మూడు రోజుల కిందట వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్యుడి వద్దకు వెళ్లినప్పుడు అక్కడ రెండు కాళ్లు, దడవ ఎముక విరిగిన ఒక యువకుడు దయనీయ స్థితిలో ఉన్న వ్యక్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కడప జిల్లాకు చెందిన కరీముల్లా చెర్లపల్లిలోని ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. కంపెనీలో పని ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో వేగంగా వచ్చిన ఒక వాహనం ఢీ కొట్టడంతో రెండు కాళ్లు విరగడమే కాకుండా పలు గాయాలతో అపస్మార స్థితిలోకి వెళ్లాడు. తర్వాత కరీముల్లాను నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించగా విరిగిన కాలికి డాక్టర్ లలిత్ మోహన్ ఆపరేషన్ చేశారు. ఈ వివరాలను తెలుసుకున్న వనపర్తి ఎస్పీ విషయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయానికి అందించారు. ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాస్ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి ఆ వ్యక్తి చికిత్సకయ్యే ఖర్చు రూ. 2.50 లక్షల రూపాయల మేరకు ఎల్‌ఓసీ జారీ చేయాలని ఆదేశించారు. చికిత్సకు అయిన ఖర్చును ఎలా చెల్లించాలో తెలియక తీవ్ర ఆందోళన పడుతున్న సమయంలో మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి వెంటనే స్పందించి సహాయ సహకారాలు అందించారని పేర్కొంటూ, ముఖ్యమంత్రికి కరీముల్లా కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో భారీ వర్షాలు..!



తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉందని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. బుధవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా గడిచిన 24గంటల్లో ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మెదక్, వికారాబాద్‌తో పాటు పలుచోట్ల భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా మెదక్ జిల్లా రెగోడ్ గ్రామంలో 12.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది.

# ఆక్రమణలను తొలగించండి




వర్షాలు ముంచెత్తుతున్న వేళ నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఒక చెరువు నుంచి మరో చెరువుకు ఉన్న నాలాలు కబ్జాకు గురి అవ్వడంతో పాటు.. వరద కాలువలన్నీ ఎక్కడో ఒక దగ్గర ఆక్రమణలకు గురై వరద నీరు తమ నివాసాలను ముంచెత్తుతోందని పలువురు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్యాచ్‌మెంట్ ఏరియా ఎంత ఉంది.. నాలా ఎంత వెడల్పులో ఉంటే సరిపోతుంది అనే విషయాన్ని అధ్యయనం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు.. సర్వే నంబరు ఒకటి చూపించి మరో చోట ఉన్న ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారని, పార్కులు, ప్రజావసరాలకు ఆద్దేశించిన స్థలాలు కబ్జా చేస్తున్నారంటూ పలువురు ఫిర్యాదులందజేశారు. ఇలా హైడ్రా ప్రజావాణికి సోమవారం వచ్చిన 26 ఫిర్యాదుల్లో ఎక్కువ నాలాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపైనే ఉన్నాయి. ఫిర్యాదులను హైడ్రా అదనపు కమిషనర్ శ్రీ ఎన్ అశోక్ కుమార్ గారు పరిశీలించి సబంధిత అధికారులకు వాటి పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

## అంధ విద్యార్థులకు సంగీత వాయిద్య పరికరాల పంపిణీ



కరీంనగర్ కలెక్టరేట్ : కరీంనగర్ జిల్లాలోని ప్రభుత్వ అంధుల పాఠశాల విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సంగీత వాయిద్య పరికరాలను పంపిణీ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో పంపిణీ చేయగా ఆ సామాగ్రితో వారు పాటలు పాడి ఆకట్టుకున్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగీతంలో విద్యార్థులకు తర్ఫీదునివ్వగా, సీఎం చేతుల మీదుగా వారికి వాయిద్య సామాగ్రి అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత ఖర్చులతో విద్యార్థులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులో హైదరాబాద్‌కు తరలించారు. అనంతరం విద్యార్థులు పాడిన పాటల సీడీ, దివ్యదృష్టి వీడియో ఆల్బమ్‌లను సీఎం రేవంత్, మంత్రులు పొన్నం, అడ్లూరితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టు అంధులైన ఈ చిన్నారులు తమ దివ్యదృష్టితో సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో ఉన్న స్తోత్రాలను కూడా అలవోకగా పాడుతుండటం అభినందనీయమన్నారు. సొంత భాష కూడా సక్రమంగా ఉచ్చరించలేని ప్రస్తుత పరిస్థితుల్లో స్పష్టంగా రాగయుక్తంగా స్తోత్రాలు ఆలపించటం ఎంతో ఆనందాన్నిచ్చిందన్నారు. వీరితోపాటు సంగీత ఉపాధ్యాయురాలు సరళను సీఎం అభినందించారు. కఫిసో అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర సమన్వయంతో సాగిన ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్, కలెక్టర్ పమేలా సత్పతి, బాల గాయకులు సింధుశ్రీ, శ్రావణి, తిరుమల, అఖిల, నిత్యశ్రీ, జాహ్నవి, కల్పన, ప్రణయ్, సాయిరామ్, మణిదీప్, అక్షయ్, వరుణ్ తేజ్, మణిరతన్, లోహిత్‌తోపాటు ప్రభుత్వ బధిరుల పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి పిల్లలతో కలిసి సచివాలయాన్ని సందర్శించారు.

## నెతన్యాహూ జాగ్రత్త, ఖతార్ మా మిత్రదేశం: ట్రంప్



గత వారం గాజాలో కాల్పుల విరమణ కోసం అమెరికా చేసిన ప్రతిపాదనలపై చర్చించేందుకు దోహాలో సమావేశం అయిన హమాస్ నేతలపై సమ్మిట్ ఆఫ్ ఫైర్ పేరుతో ఇజ్రాయెల్ విరుచుకుపడ్డ విషయం అందరకీ తెలిసిందే. అయితే ఈ దాడుల్లో ఖతార్ భద్రతా అధికారి సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా దీనిపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. తమ దేశానికి కీలక మిత్రదేశంగా ఉన్న ఖతార్ పట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా ఈ దాడులు లక్ష్యాలను ఛేదించడంలో విఫలం అయ్యాయని.. కానీ ఆరుగురి ప్రాణాలను మాత్రం తీశాయంటూ వ్యాఖ్యానించారు. మోరిస్టౌన్ విమానాశ్రయంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సమయంలోనే ఆయనకు మీడియా ప్రతినిధులు ఓ ప్రశ్న అడిగారు. ముఖ్యంగా ఈ దాడుల గురించి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ఏమైనా చెప్పాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. దీనికి ట్రంప్ సమాధానం చెబుతూ.. వారు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. హమాస్ విషయంలో ఏదైనా చర్య తీసుకోవాల్సి ఉంటుందని, కానీ ఖతార్ అమెరికాకు గొప్ప మిత్ర దేశం అని పేర్కొన్నారు. ఈ విషయం చాలా మందికి తెలియదని చెప్పారు. ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడానికి కొన్ని రోజుల ముందు ఆయన న్యూయార్క్‌లో ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ బిన్ జస్సిమ్ అల్ థానీతో విందులో పాల్గొన్నారు. అప్పుడే ఖతార్ ప్రధానిని గొప్ప వ్యక్తిగా అభివర్ణించిన ట్రంప్.. ఆయనకు దేశ ప్రతిష్టను మెరుగుపరచుకోవాలని సలహా ఇచ్చానట్లు చెప్పారు. ప్రజలు ఖతార్ గురించి చాలా చెడుగా మాట్లాడుతున్నారని.. కానీ అలా ఉండకూడదని పేర్కొన్నారు. న్యూయార్క్‌లో సెప్టెంబర్ 11 దాడుల జ్ఞాపకార్థం జరిగిన ఈ విందులో మధ్య ప్రాచ్య ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ కూడా పాల్గొన్నారు. విందు తరువాత ఖతార్ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ హమాహ్ అల్-ముఫ్తా ఎక్స్ వేదికగా.. అధ్యక్షుడితో గొప్ప విందు అని అన్నారు. అదిప్పుడే ముగిసిందని చెప్పుకొచ్చారు.

# 25న బతుకమ్మకుంటలో బతుకమ్మ ఉత్సవాలు

– ఏర్పాట్లను పరిశీలించిన నేతలు, ఉన్నతాధికారులు...
– సర్వాంగ సుందరంగా రూపుదిదుకుంటున్న బతుకమ్మకుంట...



బతికే ఉన్నాను అని నిరూపించుకున్న బతుకమ్మ కుంట.. పేరును సార్థకత చేసుకుంటూ ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలకు సిద్ధమౌతోంది. ఈ నెల 25వ తేదీన బతుకమ్మ ఉత్సవాలకు బతుకమ్మ కుంట వేదికౌతోంది. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ ఉత్సవాలకు హాజరౌతున్నారు. అదే రోజు పండగ వాతావరణంలో బతుకమ్మకుంటను నగర ప్రజలకు ముఖ్యమంత్రి అంకితం చేయనున్నారు. బతుకమ్మ కుంట వద్ద ఈ ఉత్సవ ఏర్పాట్లను ముఖ్యమంత్రి సలహాదారుడు శ్రీ వేంనరేందర్ రెడ్డి గారు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు, జీహెచ్ ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్‌వీ కర్ణన్, జలమండలి ఎండీ కె. అశోక్‌రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొని అక్కడి ఏర్పాట్లను వివరించారు. జాతీయ స్థాయిలో బతుకమ్మ కుంటకు గుర్తింపు వచ్చేలా ఇక్కడ బతుకమ్మ ఉత్సవాలు జరగాలని సమీక్ష సమావేశంలో శ్రీ వేంనరేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. బతుకమ్మ కుంట చుట్టూ రాబోతున్న ఆకర్షణలను అడిగి తెలుసుకున్నారు.

## అమాయకుల నుంచి రూ. కోట్లు కొజేస్తున్న సైబర్ నేరగాళ్లు...



సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు పాల్పడుతున్నారు. చేతిలో ఉండే స్మార్ట్ ఫోన్‌లోనే సమాచారం మొత్తం ఉండటంతో ఒక్క క్లిక్‌తో బ్యాంక్ ఖాతాల్లోని సొమ్మునంతటినీ ఖాళీ చేస్తున్నారు. పెట్టుబడుల పేరుతో మొదట లాభాలు చూపించి వారిపై పూర్తి నమ్మకం ఏర్పడ్డాక అధిక మొత్తంలో నగదు కాజేస్తున్నారు. ఇదే తరహాలో హైదారాబాద్‌లోని ఓ విశ్రాంత ఉద్యోగిని స్టాక్ మార్కెట్లో పెట్టుబడులతో భారీగా లాభాలు సంపాదించవచ్చు అని చెప్పి , రూ.15 వేల లాభంతో ఎరవేసిన సైబర్ నేరగాళ్లు ఏకంగా రూ.6.8 కోట్లు కొట్టేశారు. బాధితుడు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్బీ)కి ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం కేసు నమోదైంది.

## ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ను కలిసిన ఉప్పల భార్గవ్



**గజ్వేల్ సెప్టెంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల్ అనాజిపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు ఉప్పల భార్గవ్ మంగళవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా ఉప్పల భార్గవ్ మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ జన్మదినం సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని, రైతులకు అందుబాటులో ఉంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మార్వో శ్రవణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు

## డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలి




**మన వార్త సెప్టెంబర్ 16(కోదాడ నియోజకవర్గ ప్రతినిధి )** నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలోని చింతల కాలనీలో డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని రత్నవరం గ్రామంలో సిపిఎం ప్రజా పోరులో భాగంగా సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చింతల కాలనీలో సరైన డ్రైనేజీ లేక వీధుల గుండా మురుగు నీరు ప్రవహిస్తూ ఇండ్లలోకి వస్తున్నాయని అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామంలో కుక్కలతో భయభ్రాంతులకు ప్రజలు గురవుతున్నారని , వీధి దీపాలు లేక గ్రామ ప్రజలు రాత్రి చీకట్లోనే ఇబ్బందులు పడవలసి వస్తుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారని వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని బెల్లంకొండ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ సర్వే కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్ సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి కన్నెబోయినసైదయ్య ,సీతానగరం, సతీష్,కన్నెబోయిన ఉప్పలయ్య, దున్న మిన్నయ్య, గోగులవెంకన్న, కనకం శ్రీను, కుంచం ముత్తయ్య,ఆత్కూరి రోజా పప్పుల ధనమ్మ,సల్లా సుశీల, సూరే పెల్లి హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ కు ఘన సన్మానం



**గజ్వేల్ సెప్టెంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం వారిని గజ్వేల్ ఐఓసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వ అధికారిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు వారితో పాటు సామాజిక కార్యకర్త తండా బాలకృష్ణ గౌడ్,ఆర్యవైశ్య నాయకులు గుడాల శేఖర్ గుప్త,మురళి,ఉప్పల భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ను కలిసిన జర్నలిస్ట్ మురళి గుప్తా




**గజ్వేల్ సెప్టెంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మురళి గుప్తా మంగళవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా మురళి గుప్తా మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ జన్మదినం సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని, రైతులకు అందుబాటులో ఉంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మార్వో శ్రవణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

## కొత్తగూడెంలో బార్బర్స్ డే "వృత్తిపై పేటెంట్ ఫెడరేషన్ పునరుద్ధరణ తప్పనిసరి"

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 16 (మనవార్త ప్రతినిధి)**
కొత్తగూడెం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బార్బర్స్ డేను జెండా ఆవిష్కరణతో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు కురిమెళ్ళ వెంకన్న నేతృత్వంలో ఉమెన్స్ కాలేజీ సమీపంలోని సంఘ కార్యాలయం వద్ద జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ "నాయి బ్రాహ్మణులు ఐకమత్యంతో పోరాటాలు చేసి తమ వృత్తిపై పేటెంట్ హక్కు సాధించుకోవాలి. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్‌ను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తప్పవు" అని హెచ్చరించారు. ముఖ్య అతిథి, తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ మాట్లాడుతూ "అగ్రవర్ణ పాలక వ్యవస్థలో మనకు న్యాయం జరగదు. బహుజన రాజ్యం ఏర్పడినప్పుడే మన హక్కులు కాపాడబడతాయి" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి తూముల సదానందం మాట్లాడుతూ %-% "ఆదిమానవుడి నుంచి శుభ్రతకు మార్గం చూపినవాడు నాయి బ్రాహ్మణుడు. సమాజానికి అపూర్వమైన సేవ అందించిన వృత్తికి రక్షణ కల్పించడం ప్రభుత్వ ధర్మం" అని స్పష్టం చేశారు. పట్టణ కార్యదర్శి మాదాసు సత్యనారాయణ మాట్లాడుతూ "గత 30 ఏళ్లుగా నాయి బ్రాహ్మణులను ఏకం చేసి అనేక సమస్యలకు పరిష్కారం సాధించాము. ఇకపై ప్రతి హక్కు సాధించే వరకు పోరాటం ఆగదు" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కురిమెళ్ళ దుర్గయ్య, లాలయ్య, చుంచుపల్లిమండల అధ్యక్షులు కడియాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మందుల కనకరాజు, కురిమెళ్ళ రవికుమార్, రాజ్‌కుమార్, డాక్టర్ రఘునాథ్, కళ్యాణ్, మనీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లాభాల్లో 5 శాతాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 16 (వాన వార్త ప్రతినిధి)** మలబార్ గ్రూపు సి.ఎస్.ఆర్ ప్రాజెక్ట్ లో భాగంగా,వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో,నర్చరింగ్ బిగినింగ్స్' అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన మలబార్ గ్రూప్ చైర్మన్ఎం.పి.అహ్మద్, మరియు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్ ఆఫ్రిన్, కోయికోడ్ లోని మలబార్ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. మలబార్ గ్రూప్ ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్హాఆషర్ ఓ,వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ బి.ముహమ్మద్ ఆపిల్,మలబార్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషాద్ ఎ.కె. హాజరయ్యారు. నర్చరింగ్ బిగినింగ్స్' ప్రాజెక్టును అమలు చేయడానికి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన మలబార్ గ్రూప్. సామాజిక బాధ్యత పట్ల తన నిరంతర నిబద్ధతలో భాగంగా,వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియా సహకారంతో,నర్చరింగ్ బిగినింగ్స్,అనే కొత్త సి.ఎస్.ఆర్ చొరవను ప్రారంభించినట్లు మలబార్ గ్రూపు ప్రకటించింది. పట్టణ ప్రాంతాల్లో వెనుకబడిన వర్గాల తల్లులు మరియు పిల్లలకు పోషకాహారం అందించడంతో పాటు,వారి శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి,పిల్లల మానసిక మరియు మేధో వికాసానికి మద్దతు ఇవ్వడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించబడింది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నేషనల్ ప్రొఫెషనల్ ఆఫీసర్ డాక్టర్ పి. ముహమ్మద్ అషీల్ మాట్లాడుతూ,నర్చరింగ్ బిగినింగ్స్ ప్రాజెక్ట్ సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లల అభివృద్ధిని గణనీయంగా మెరుగుపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ చొరవ విజయవంతంగా అమలు అయ్యేలా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మలబార్ గ్రూప్కు అన్ని విధాలుగా సహకారం మరియు మద్దతును అందిస్తుంది,అని అన్నారు. 1993లో మలబార్ గ్రూప్ స్థాపించబడినప్పటి నుండి,తమ లాభాల్లో 5 శాతాన్ని సామాజిక సేవా కార్యక్రమాలకు కేటాయిస్తోంది. హంగర్ ఫ్రీ వరల్డ్ ప్రాజెక్టు ద్వారా, ప్రస్తుతం భారతదేశంలో ప్రతి రోజూ 60,000 మందికి మరియు జాంబియాలోని మూడు పాఠశాలల్లో 10,000 మంది విద్యార్థులకు ఉచిత పోషకాహార భోజనాన్ని అందిస్తోంది. అదనంగా,వీధి పిల్లలు మరియు పాఠశాల మానేసిన వారికి ఆహారం మరియు విద్యను అందించడానికి,వారు పాఠశాల విద్యకు తిరిగి. వచ్చేలా సహాయపడటానికి భారతదేశం అంతటా 700 కంటే ఎక్కువ మైక్రో-లెర్నింగ్ సెంటర్లు స్థాపించబడ్డాయి. అదనంగా,దాదాపు 30,000 మంది పిల్లలను తిరిగి పాఠశాలకు తీసుకువచ్చారు. నిరాశ్రయులైన తల్లులకు మద్దతు ఇవ్వడానికి 'గ్రాండ్ మా హోమ్'ను కూడా నిర్వహిస్తోంది మలబార్ గ్రూప్. 2007లో స్కాలర్షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుండి, ఇప్పటి వరకు మలబార్ గ్రూప్ 1,15,000 కంటే ఎక్కువ మంది బాలికలకు స్కాలర్షిప్స్ అందించింది. అంతేకాకుండా,ఈ ఒక్క సంవత్సరంలోనే నిరుపేద బాలికల విద్యను ప్రోత్సహించడానికి 33,000 స్కాలర్షిప్స్ మలబార్ ఛారిటబుల్ ట్రస్ట్ పంపిణీ చేయబోతుంది. మలబార్ గ్రూప్ యొక్క సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆరోగ్యం, గృహనిర్మాణం, విద్య,మహిళా సాధికారత మరియు పర్యావరణ పరిరక్షణ భాగంగా ఉన్నాయి.

## చుంచుపల్లిలో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన వార్తా ప్రతినిధి సెప్టెంబర్ 16 :** చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంప్ మహమ్మద్ రజబ్ అలీ భవన్‌లో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు గారు మహమ్మద్ రజబ్ అలీ చిత్రపటానికి పూలమాల వేసి, పార్టీ జెండా ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబిర్ పాషా, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, వాడపల్లి జకరయ్య ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల స్థాయి పాఠశాల క్రీడా ఎంపికలు : చుంచుపల్లి మండలం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన వార్త మన ప్రతినిధి సెప్టెంబర్ 16:** సెయింట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చుంచుపల్లి మండలం ఈనెల 16,17 తేదీల్లో మండల రాష్ట్ర సాయి పాఠశాల క్రీడా ఎంపికలు జరుగుతున్నాయి. ఈ ఎంపికలో వివిధ పాఠశాలల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని %వీజూ% బాలాజీ గారు, సెయింట్ జేవియర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మేనేజర్ రెవరెంట్ బాలస్వామి గారు. తదితరులు ప్రారంభించారు. ఈ ఎంపిక వివిధ పాఠశాలల ల ఆధ్వర్యంలో జరిగాయి.

## సమస్యల పరిష్కారం కోసమే గ్రామాలలో పర్యటన...




**-ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురండి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత..!**

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి)** గ్రామాలలో సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం కోసమే గ్రామాలలో పర్యటించడం జరుగుతుందని, ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ తెలిపారు, ఓవైపు వర్షం మరోవైపు సమస్యలు గ్రామంలో పర్యటించి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామస్తులతో మాట్లాడి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ గ్రామ సమస్యలను తెలుసుకున్నారు,చిన్న శంకరంపేట మండలం కామారం తండా, గ్రామా%శీ%లో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ పర్యటించారు కామారం తండాలో త్రాగునీరు, విద్యుత్తు, రోడ్లు, తోపాటు కమ్యూనిటీ హాలు, గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు కావాలని గ్రామంలో ఉన్న సమస్యలను తండావాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు, పనులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా రాజిరెడ్డి, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ లు మాట్లాడుతూ పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ రేషన్ కార్డులు కానీ అందివ్వలేదని దోచుకోవడం దాచుకోవడం తప్ప వారు ఎలాంటి అభివృద్ధి చేయలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మెదక్ నియోజకవర్గానికి తీసుకువచ్చి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని ఏడుపాయల దుర్గామాత దేవాలయ అభివృద్ధి కోసం అదేవిధంగా మెదక్ చర్చి అభివృద్ధి కోసం నిధులు కేటాయించి నియోజకవర్గంలో పర్యటించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని, ప్రతి పేదవాడు ధనికులతో సమానం తినాలని ఉద్దేశంతో సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందజేయడం జరుగుతుందని, ఇటీవల కురిసిన భారీ వర్షాలక వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు మంత్రులు ముఖ్యమంత్రితో మాట్లాడి రైతులను ఆదుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, మెదక్ నియోజకవర్గం లో ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో 20 కోట్ల రూపాయల నిధులతో సుమారు 25 ఎకరాల స్థలంలో



ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించడం జరుగుతుందని ఆయన సూచించారు, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ, మాజీ ఎంపీపీ పాండరి గౌడ్, శ్రీమాన్ రెడ్డి, మంగ్యా నాయక్,రాజు రెడ్డి, యాదవరావు, పోతరాజు జనార్ధన్ గోపాల్ రెడ్డి,గడిల సుధాకర్, మోహన్ నాయక్, తిగుళ్ల బిక్షపతి, అశోక్ నాయక్ రాజాసింగ్, తౌరియా నాయక్,రాజ్ కుమార్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యా



**– మండల విద్యాధికారి వినయ్ కుమార్...**

**వేములవాడ సెప్టెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి)** సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామానికి చెందిన మాంకాళి హరీష్ స్వాతి దంపతులు చందుర్తి మండలం లోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, విద్యార్థి గుర్తింపు కార్డులను విరాళంగా ఇవ్వడం జరిగింది. హరీష్ కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ప్రభుత్వ ఉద్యోగం పొందడం జరిగింది. వీరు అందించిన టై, బెల్ట్ మరియు ఐడి కార్డులను మండల విద్యాధికారి వినయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో కానిస్టేబుల్ గా పని చేస్తున్న హరీష్ మరియు స్వాతి గార్లను విద్యాధికారి అభినందించారు.ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, కావున తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఉచిత విద్యతో పాటు యూనిఫామ్, పుస్తకాలు, నోట్ బుక్స్ మరియు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు భార్గవి గారు మాట్లాడుతూ హరీష్ స్వాతి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి)** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ప్రతి గ్రామంలో సిసి రోడ్ల ఏర్పాటుకు నిధులు కేటాయించడం జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు, చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామంలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ గడిల సుధాకర్ ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని మెదక్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరచడం జరుగుతుందని ఎక్కడ ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని అన్నారు, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి నిధులు కేటాయించి సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, గత పది సంవత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం సుమారు రెండు సంవత్సరాలని చేసి చూపించడం, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కామారం మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీపీ పాండరీ గౌడ్, శ్రీమాన్ రెడ్డి, యాదవరావు, రాజు రెడ్డి,పోతరాజు జనార్ధన్, గోపాల్ రెడ్డి,బిక్షపతి, రాజాసింగ్, అశోక్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం బారులు తీరిన రైతులు




**–పోలీస్ పహారాలో టోకెన్లను అందజేసిన సొసైటీ సిబ్బంది..**

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం చందంపేట ప్రాథమిక సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు తమ కుటుంబ సభ్యులతో తరలివచ్చి యూరియా కోసం బారులు తీరారు, ఒక వ్యక్తికి ఒక సంచి ఇస్తున్నారన్న సమాచారంతో మహిళలు సైతం వచ్చి వరుసలో నిలబడ్డారు, ఇంటి వద్ద పనులను వదులుకొని యూరియా కోసం ఉదయం నుండే పడిగాపులు కాస్తున్నామని రైతులకు సరిపడా యూరియా అందించి రైతులను ఆదుకోవాలని మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, పంట నాటు వేసి సుమారు నెలరోజులు గడుస్తున్నా యూరియా మందులు వేయకపోవడంతో పంట ఎర్రబారుతుందని సమయానికి యూరియా వేయకపోతే పంట దిగుబడి సరిగ్గా రాదని అధికారులు స్పందించి ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా అందించాలని రైతుల కోరారు, యూరియా వచ్చిందంటే చాలు మహిళా రైతుల సైతం తరలివస్తున్నారు సరిపడా యూరియా వచ్చేది ఎన్నడు మా కష్టాలు తీరేది ఎప్పుడు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు,

# వృద్ధుల చట్టం పై అవగాహన..


**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**వృద్ద దంపతులను పట్టించుకోని కొడలుకు వృద్దల చట్టం పై మంగళవారం అధికారులు అవగాహన కల్పించారు.మాచినపల్లి గ్రామానికి చెందిన పర్లపెల్లి ఎల్లయ్య, రాజమ్మ దంపతుల కుమారుడు పర్లపెల్లి శంకర్ గత నాలుగు సంవత్సరాల క్రితం మృతిచెందాడు శంకర్ భార్య సుశీల గత సంవత్సరం నుండి పోషణ బాగోగులు చూడటం లేదని ఎల్లయ్య ఆర్డిఓ కు ఫిర్యాదు చేశారు. నెలకు రూ .5000 పోషణ నిమిత్తం ఇవ్వాలని కోడలు సుశీల కు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయమై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని అధికారులు విచారణ చేపట్టారు.ఆర్డీవో ఆదేశాలు సుశీల దిక్కరించడంతో ఆర్డీవో ఆదేశాలు అనుసరించి అధికారులు వృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. సత్యనారాయణ, డివిసి కౌన్సిలర్ పద్మావతి మహిళా సాధికారత కేంద్రం,జెండర్ స్పెషలిస్ట్ ఈ. శైలజ,పోలీస్ కానిస్టేబుల్లు రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ను కలిసిన బాలకృష్ణ గౌడ్



**గజ్వేల్ సెప్టెంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త తండా బాలకృష్ణ గౌడ్ మంగళవారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా తండా బాలకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ జన్మదినం సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని, రైతులకు అందుబాటులో ఉంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మార్వో శ్రవణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకోవడం జరిగిందని అన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల విద్యాధికారి శ్రీనివాస్



**రామాయంపేట సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి )** మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని కాట్రియాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలతో పాటు పలు రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రాథమిక జడ్పీ పాఠశాలలను కూడా పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని ఆయన భోజనం నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదికి సంబంధించి మధ్యాహ్న భోజన వంట కార్మికులు తమ సమస్యలను ఎంఈఓ దృష్టికి తీసుకువచ్చారు. వంటకు సంబంధించిన బిల్లులు సకాలంలో విడుదల కావడంలేదని, దీంతో విద్యార్థులకు భోజనం వడ్డించడానికి బయట నుంచి అప్పుగా వస్తువులు తెచ్చి వంట చేయాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను వెంటనే చెల్లించాలని వారు కోరారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించిన జూకన్న కుటుంబం

**చేవెళ్ల సెప్టెంబర్ 16:మన వార్త ప్రతినిధి**
చేవెళ్లకు చెందిన వ్యాపారవేత్త శ్రీ జూకన్న గోపాల్‌రెడ్డి సుశీలమ్మ దంపతులు, మనుమడు గీత్ శ్రీనందన్ రెడ్డి జన్మదినం సందర్భంగా చేవెళ్ల బాలికల ఉన్నత పాఠశాలకు బీరువాలు, ఇతర అవసరమైన వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మెహరున్నిస బేగం, ఉపాధ్యాయినులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత, సామాజికవేత్త, ఉపాధ్యాయుడు, పి. రామకృష్ణారావు,ఉన్నత పాఠశాల సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు...

# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి



**చిన్న శంకరంపేటసెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ పరిధిలో జిల్లా మరియు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సాయి రెడ్డి శాలువా మెమెంటులతో ఘనంగా సన్మానించారు, జిల్లాస్థాయిలో ఎంపికైన మనీష్ రెడ్డి, చంద్రశేఖర్, నవిత, ముగ్గురు ఉపాధ్యాయులతో పాటు మండల స్థాయిలో ఎంపికైన రవి, శ్రీనివాస్, లలిత, రాజు, సంతోష్, ఐదుగురు ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవపదమైనదని, గురువు లేని విద్య గుడ్డి వంటిదని అందుకే గురువులకు ఉన్న ప్రాధాన్యత ఇంకెవరికి ఉండదని ఆయన అన్నారు, ఒక వ్యక్తి ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న దాని కారణం గురువేనని ఆయన తెలిపారు, సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని విద్యార్థులను గొప్ప పౌరులుగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత ఉపాధ్యాయులైన అన్నారు అందుకే గురువు స్థానం గొప్పదని చెప్పారు, ఈ కార్యక్రమంలో దరిపల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, చందంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కాంప్లెక్స్ పరిధిలోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ఆదుకోవాలని కలెక్టర్కు వినతిపత్రం అందజేత



**–జిల్లా ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్..**

**గంభీరావుపేట సెప్టెంబర్ 16 మన వార్త ప్రతినిధి** రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆన్లైన్ ద్వారా చేయుటకు సిఎస్సి సెంటర్లకు అనుమతినివ్వాలి.. కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పౌర సేవలను మరియు రెవెన్యూ సర్వీసులు, ఆర్టిఏ సర్వీసులు, లేబర్ కార్డు సర్వీసులు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు చేసుకుని సేవలను సిఎస్సి కామన్ సర్వీస్ సెంటర్ లకు చేయుటకు అవకాశం కల్పించాలని గ్రామస్థాయిలో ప్రజలకు, పౌర సేవలను మరింత చేరువ అయ్యే అవకాశం ఉన్నందున సిఎస్సి ద్వారా చేయుటకు అనుమతిని ఇవ్వాలనికోరుతూ జిల్లా కలెక్టర్కు తెలంగాణ సిఎస్సి విలేజ్ డిజిటల్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఎస్సి సెంటర్ నిర్వాహకులు గత 12 సంవత్సరాలుగా గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వ సేవలను డిజిటల్ లిటరసీ మిషన్ కంప్యూటర్ శిక్షణ, ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్, పిఎంకెవి, వంటి అనేక కార్యక్రమాలను పట్టణ గ్రామీణ స్థాయి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆన్లైన్ అప్లికేషన్లను చేస్తూ గ్రామస్థాయిలో ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటున్న మాకు రాష్ట్ర ప్రభుత్వ సర్వీస్ అప్లికేషన్ చేసేలా కల్పించాలని కోరామన్నారు.అధ్యక్షులు బింగి క్రాంతికుమార్, ఉపాధ్యక్షులు కూడేల్లి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ బండారి సృజన్, అంబటి సాయి కృష్ణ, రమేష్, ఆదిత్య రెడ్డి, ఏడబోయిన అనిల్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం



**గంభీరావుపేట సెప్టెంబర్ 16 మనవార్త ప్రతినిధి**
స్థానిక గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. .వి.విజయలక్ష్మి అధ్యక్షతన, రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకురాలు వీ.వాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఓజోన్ పొరను రక్షించుకోవడం మన అందరి బాధ్యత. ఓజోన్ పొర లేకపోతే ఈ భూమిపై జీవమన్నదే ఉండదు. జీవరాశి మనుగడకు పరోక్ష కారణం ఓజోన్ పొరనే. ఈ ఓజోన్ పొర లేకపోతే భూమి అగ్నిగోళంగా మండుతుండేదాని తెలిపారు.రసాయన శాస్త్ర అధ్యాపకురాలు .వి.వాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమ నేపథ్యం "ఫ్రమ్ సైన్స్ టూ గ్లోబల్ యాక్షన్."అని తెలుపుతూ ఓజోన్ పొర తరుగుదలను దానికి గల కారణాలను మరియు దాని పరిరక్షణకు చేపట్టే కార్యక్రమాలు సాంకేతిపరంగా విశితంగా, వివరించారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు రాధిక, శివాని, విందు, హర్షిత, విజయలక్ష్మి తదితర విద్యార్థులు ఓజోన్ పొర తరిగి పోవడానికి గల కారణాలు దాని పరిరక్షణకు చేపట్టే జీవన సరళిని పోస్టర్, మోడల్ ప్రజెంటేషన్ రూపంలో అందరినీ ఆకట్టుకునే విధంగా ప్రదర్శించారు. ఇట్టి ఓజోన్ పొర యొక్క విశిష్టతను పరిరక్షణను మానవ జీవన విధానంలో మార్పును, ప్రభుత్వ విధానములో కొత్తదనమును, శాస్త్ర పరిశోధన అంశాలలో విప్లవాత్మకమైన మార్పుల యొక్క ఆవశ్యకతను గురించి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్,పి. ధర్మపురి, డాక్టర్ శ్రావణ్ కుమార్ డాక్టర్ ఆది విష్ణు, డాక్టర్ కె. వి.బిక్షమయ్య,శ్రీనివాస్ మనోహర్, సుచరణ్, కృష్ణ ప్రసాద్,మహేష్, జగన్నాథం, శైలజ, దీపికా,భార్గవి, రమ్య, రవీందర్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జమ్మికుంట దుర్గ కాలనిలో దుర్గామాత కర్ర పూజ



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని 7వ వార్డు దుర్గా కాలనీలో విద్యోదయ హాస్టల్ ఆవరణలో త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా దుర్గా కాలనీలోదుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరము దుర్గామాతను ఏర్పాటు చేయడం జరుగుతుంది ప్రతి సంవత్సరం పేత్రాఅమావాస్య ముందు కర్ర పూజ చేయడం ఆనవాయితిగా జరుగుతుంది.దుర్గా కాలనీలో మండపం పూజ స్థానిక భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండపా పురోహితులు గడపురం మహేశ్ కుమార్, పంతాటి రవీందర్ తిరుమల, తోట రవి రాధా , ఉడుగుల మహేందర్ భార్గవి, పొనగంటి సారంగం, పొనగంటి మధు, కాటిపల్లి మధుసూదన్ రెడ్డి తోట రాజయ్య,కాటన్ శ్రీనివాస్ ,మాడిశెట్టి వనమాల, పంచగిరి రజిత, వేషాల మమత, నిమ్మకాయల లత, త్రిశూల్ అసోసియేషన్ యూత్ సభ్యులు పంచాగిరి అఖిల్,తనుగుల సాంబరాజు, గుజ్జెటి శ్రీనివాస్, పంతాటి అరవింద్,సాయిని శ్రీనివాసు, హేమలత, ఆకుల శివ రాధ భరత్, తదితరులు పాల్గొన్నారు

## యాజమాన్యం మొండి వైఖరికి ఎఐటీయూసీ నిరసన



**-సెప్టెంబర్ 19న కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం ముందు మహా ధర్నా పిలుపు..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 16 (మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్తుపల్లి జెవిఆర్ (సమంత) పిట్ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన గుర్తింపు కార్మిక సంఘం ఎఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.వీరస్వామి, సత్తుపల్లి కార్యదర్శి సముద్రల సుధాకర్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరిని తీవ్రంగా ఖండించారు.సియండి తో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో కార్మికుల కోసం ఒప్పుకున్న డిమాండ్లపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 35% లాభాల వాటాను కార్మికులకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.కార్మికుల హక్కుల కోసం పోరాటం తప్పదని పేర్కొంటూ, ఈ నెల 19వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం ముందు జరగనున్న మహా ధర్నాలో సత్తుపల్లి జెవిఆర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జెవిఆర్ ఓసి జాయింట్ కార్యదర్శి ఆర్.భరణి, జెవిఆర్ ఓసి పిట్ కార్యదర్శి నర్సింహరావు, సీనియర్ నాయకులు బి.సుధాకర్, ఏసుపాదం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు చేయాలి..



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట లో కోర్టు ఏర్పాటు చేయాలని న్యాయవాదులు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు.జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాలను కలుపుకొని జమ్మికుంటలో ప్రధమ శ్రేణి జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు మరియు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలకు చెందిన న్యాయవాదులు హుజూరాబాద్ లోని కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో ప్రణవ్ బాబు ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం అందజేశారు. ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి జమ్మికుంటలో కోర్టు ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తానని న్యాయవాదుల కు హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వోలుగూరి సదయ్య, ఏ బూసి లింగారెడ్డి, పొట్లపల్లి శ్రీధర్ బాబు, నక్క సత్యనారాయణ,మొలుగూరి సదయ్య, హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నూతల శ్రీనివాస్, కనకం తిరుపతి, ముంజల విజయ్ , పింగిలి రమేష్ , సుకన్య, శ్రీరామ్ శిరీష, అబ్బరవేణి రాజు, వంశీకృష్ణ గూడెపు, అప్పని రాజు, పిట్టల రాజేష్, ముంజాల విజయ్, మోరే కళ్యాణ్, గుండ వరప్రసాద్,నవీన్ కుమార్, మారపల్లి శ్రీధర్, దూడపాక శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం గోడ పత్రికను ఆవిష్కరించిన ఎస్ఐ కె వినయ్ కుమార్



**జహీరాబాద్, సెప్టెంబర్ 16 (మన వార్త):** దళిత జర్నలిస్ట్ ఫోరం గోడ పత్రికను జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్ట్ ఫోరం జహీరాబాద్ డివిజన్ కో కన్వీనర్ కె నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 19 శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం రవీంద్ర భారతీ లో జరిగే దళిత జర్నలిస్ట్ ఫోరం 10 వ రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీజేఎఫ్ సభ్యులు టి అశోక్ కుమార్, యం శ్రీనివాస్, యం చందుకుమార్, యం రాజేందర్, సుశీల్ తేజ పాల్గొన్నారు.

## శిధిలావస్థలో సబ్ స్టేషన్ కార్యాలయం...



**నిజాంపేట సెప్టెంబర్ 16( మన వార్తా ప్రతినిధి)**

నిజాంపేట మండల కేంద్రంలోని 33 / 11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం శిథిలా వ్యవస్థలోకి మారింది. గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు భవనం పూర్తిగా ఉరవడంతో గదిలో కూర్చోలేని పరిస్థితి నెలకొందన్నారు. భవనం ఎప్పుడు కూలిపోతుందో అనే పరిస్థితిలో ఉన్నామని ఆపరేటర్లు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి నూతన భవనం ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతున్నారు.

## ఖో-ఖో టోర్నమెంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా వెూటకొండూరు మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం రోజు యాదాద్రి జిల్లా స్థాయి ఖో-ఖో టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన జాతీయ క్రీడా అఖండ జ్యోతి వెలిగించి ఖో-ఖో టోర్నమెంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన విప్ బీర్ల అయిలయ్యకు పాఠశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత జాతీయ , క్రీడాకారుల పతాకాలను ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు..



**జమ్మికుంట/ హుజూరాబాద్, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ ప్రాంత బిడ్డగా ఈ ప్రాంత అభివృద్ధికి ముఖ్యంగా త్రాగునీటికి,విద్య పరంగా అనేక సేవలు రాజేశ్వర్ రావు అందజేశారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.మంగళవారం నాడు మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ వొడితల(సింగాపురం) రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు.సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జయంతి సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన కాంగ్రెస్ నాయకులు,అభిమానులను ఆప్యాయంగా పలకరించారు ప్రణవ్.ఈ సందర్భంగా ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.తాత ఆశయాలను కొనసాగిస్తూ,విద్య ఉద్యోగ కల్పనలో మొదటి స్థానంలో ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదినం సందర్భంగా ఇల్లంతకుంటలో రక్తదాన శిబిరం



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 16 (మన వార్త ప్రతినిధి)**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ,దేశ ప్రధాని,ప్రజల ప్రియతమ నాయకులు నరేంద్ర మోడీ వారి 75వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నరేంద్ర మోడీ వారు దేశమాత సేవలో ఆయురారోగ్యాలతో ఉండాలని అందరూ మనస్ఫూర్తిగా కోరుకోవాలని చెప్పారు.ఈరోజు చేసే రక్తదానమే రేపటి రోజున ప్రాణదానం అవుతుంది అని పేర్కొన్నారు.రక్తదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని,ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.మోడీ అభిమానులు,బీజేపీ కార్యకర్తలు మాత్రమే కాకుండా,సాధారణ గ్రామ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై మానవతా సేవలో భాగం కావాలని ఆయన అభిలషించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొలనురు ముత్తక్క,రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,మాజీ మండల అధ్యక్షుడు నాగసముద్రాల సంతోష్,మండల నాయకులు పినకాసి అనిల్,బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యువత నేతృత్వంలోని జీవాంధార చొరవ బాలవికాస భాగస్వామ్యంతో గ్రామీణ వర్గాలను మారుస్తుంది




**హసన్ పర్తి సెప్టెంబర్ 16(మనవార్త ప్రతినిధి):** ఐఎస్ఓ ధృవీకరించబడిన ప్రపంచ లాభాపేక్షలేని బాల వికాసా సహకారంతో గ్రేడ్ 12 విద్యార్థి అర్ష్ హెూరా నేతృత్వంలోని జీవాంధార చొరవ ప్రాంతం రాష్ట్ర లోని గ్రామీణ వర్గాలకు స్థిరమైన మార్పును తెస్తోంది.గత రెండు సంవత్సరాలుగా,ఈ యువత నేతృత్వంలోని ప్రయత్నం నీరు,ఆర్థిక అక్షరాస్యత మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మెరుగైన ప్రాప్యత ద్వారా ఏరియా పేరు లోని గ్రామాలలో కుటుంబాలకు అధికారం ఇచ్చింది.బాల వికాసా మరియు స్థానిక వర్గాలతో కలిసి పనిచేస్తున్న ఆరి, గృహాలు తమ మొదటి బ్యాంక్ ఖాతాలను తెరవడానికి,ఆర్థిక అక్షరాస్యత వర్క్‌షాప్‌లు నిర్వహించడానికి మరియు స్థానిక భాషలో హ్యాండ్‌బుక్‌లను పంపిణీ చేయడానికి సహాయపడ్డాయి.బాల వికాసా యొక్క అట్టడుగు అభివృద్ధి మరియు జీవాంధార యొక్క యువతతో నడిచే శక్తిలో దశాబ్దాల నైపుణ్యం ఉన్నందున,ఈ భాగస్వామ్యం సమగ్ర,స్థిరమైన జోక్యాలు గ్రామీణ జీవితాలను ఎలా మారుస్తాయో ఒక నమూనాగా మారింది.కుటుంబాలు వారి ఆర్థికవ్యవస్థను చూసుకోవడం మరియు స్థిరమైన పరిష్కారాలను స్వీకరించడం చాలా నెరవేరుతోంది అని జీవాంధార వ్యవస్థాపకుడు ఆర్ష్ హెూరా అన్నారు ఈ ప్రయాణం నాకు నిలకడ మరియుసమాజనేతృత్వంలోనిమార్పు యొక్క శక్తిని చూపించింది బాలవికాసా వద్ద,కమ్యూనిటీలు దారి తీసినప్పుడు శాశ్వత మార్పు వస్తుందని మేము చూశాము.ఆర్ష్ ఇంత చిన్న వయస్సులోనే అభిరుచి మరియు ఉద్దేశ్యం యొక్క అరుదైన కలయికను తెస్తుంది.జీవాంధారాతో,అతను యవ్వన శక్తితో ఎలా చూపించాడో, బాల వికాసా యొక్క గడ్డి నైపుణ్యంతో జత చేసినప్పుడు,ఆచరణాత్మక,మరియు చివరిగా నిర్మించిన పరిష్కారాలను అందించగలదు అని బాల వికాసా జీవాంధర గురించి జీవాంధార అనేది యువతతో నడిచే చొరవ,నీరు,ఆర్థిక అక్షరాస్యత మరియు జీవనోపాధి రంగాలలో ఆచరణాత్మక,స్థిరమైన పరిష్కారాలతో గ్రామీణ సవాళ్లను పరిష్కరించడానికి కట్టుబడి ఉంది బాల వికాసా గురించి బాల వికాసా అనేది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన,ఐసో సర్టిఫికేట్ పొందిన లాభాపేక్షలేని గ్రామీణ భారతదేశాన్ని మూడు దశాబ్దాలుగాసమాజ ఆధారిత అభివృద్ధి,సామర్థ్యం పెంపొందించడం మరియు వినూత్న జీవనోపాధి కార్యక్రమాలు ద్వారా మారుస్తుంది అని తెలియజేశారు.

## అంగన్వాడీలో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలి



**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి** అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు , గర్భిణీ స్త్రీ , బాలింతలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ప్రతి రోజు అంగన్వాడీ కేంద్రంలో ఎంత మంది పిల్లలు వస్తున్నారని , బాలింతలు , గర్భిణిలు స్త్రీలు ఎంతమంది వస్తున్నారని రిజిస్టర్ చెక్ చేశారు. రోజు పిల్లలు , గర్భిణులు , బాలింతలు వస్తున్నారా , వాళ్ళకి రోజు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా , పాలు గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. గర్భిణితో ఉన్న మహిళ తో కలెక్టర్ ఫోన్ లో మాట్లాడారు. అంగన్వాడి కేంద్రంలో రోజు భోజనం పెడుతున్నారా , పాలు ఇస్తున్నారా అని గర్భిణీ మహిళను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల దవాఖాన కి వెళ్లి చెకప్ లు చేసుకుంటున్నారా, ఆశ వర్కర్లు ప్రతి రోజు మీతో మాట్లాడుతున్నారా అని అడిగారు, ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, డెలివరీ కి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలని సూచించారు.అనంతరం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన జిల్లా కలెక్టర్. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ఎన్ని రోజులు అయిందని, ఇంటి నిర్మాణం కోసం మేస్త్రీ కి ఎంత డబ్బులు ఇస్తున్నావ్ , ఇటుక కొనుగోలు చేయడానికి ఎంత రేటు కు తీసుకున్నారని లభిదారురాలిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.మేస్త్రి రోజు వారీగా కూలీగా ఇస్తున్నానని , ఇటుకకు 7 రూపాయలు పడిందని , ఇసుక ప్రభుత్వమే ఉచితంగానే ఇస్తున్నదని ఆమె కలెక్టర్ కు తెలిపారు. నిర్మాణం పూర్తయినంత వరకు బిల్లులు వచ్చాయా అని అడిగితే వచ్చాయని ఆమె తెలిపారు.స్లాబ్ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని చెప్పారు. ఇంటి ముందు గుంతల్లో నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వాటి మీద చేరి డెంగ్యు జ్వరం వచ్చే అవకాశం ఉంటుందని వారం రోజుల కి ఒక్కసారి నీటి గుంతల్ని శుభ్రం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధిపై జోనల్ కమిషనర్‌తో కార్పొరేటర్ జితేందర్ నాథ్

**మేడ్చల్ మల్కాజ్గిరి, సెప్టెంబర్ 16 మన వార్త :** అల్వాల్ లోని మచ్చ బొల్లారం 133 డివిజన్ కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, ఐఏఎస్ ని కలిశారు. రాయల్ ఎన్‌క్లేవ్, సాయి సూర్య ఎన్‌క్లేవ్, లక్ష్మీ ఎన్‌క్లేవ్ కాలనీల్లో కొత్త సీసీ రోడ్ల మంజూరు లపై చర్చించారు. అలాగే, జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ కి ఇప్పటికే సమర్పించిన హై టెన్షన్ రోడ్, సిలెక్ట్ టాకీస్ మెయిన్ రోడ్ ప్రతిపాదనల పురోగతిని కూడా సమీక్షించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,డివిజన్ 133 కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి సురేందర్ రెడ్డి,సంబంధిత కాలనీల వాసులు,మాజీ కార్పొరేటర్ నరేందర్ చారి, రాజు గౌడ్, బి.రజేందర్ యాదవ్, శ్రవణ్ రెడ్డి, శ్రీనివాస్ రావు, కె. శ్రీనివాస్, రమేశ్ యాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలి



**మన వార్త సెప్టెంబర్ 15 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం మునగాల కేజీబీవీ పాఠశాల, మోడల్ స్కూల్, జడ్.పి. హెచ్.ఎస్ కొక్కిరేణి, నారాయణగూడెం జడ్.పి. హెచ్.ఎస్, ముకుందాపురం జడ్.పి. హెచ్, ఆకుపాముల పాఠశాలల్లో యుటిఎఫ్ సభ్యత నమోదు ప్రారంభించి మాట్లాడారు.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి పాండురంగాచారి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విక్రమ్ రెడ్డి, హుస్సేన్, కార్యకర్తలు ప్రవీణ్, లక్ష్మణ చారి, రామకృష్ణ నాయక్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి



**–జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి..**

**హసన్ పర్తి సెప్టెంబర్ 16(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి మంగళవారం టిజిఆర్ఎస్ హసన్పర్తి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు,పాఠశాలలో విద్యార్థినిల డార్మెటరీలు,డైనింగ్ హాల్,క్లాస్ రూమ్స్,లైబ్రరీ ,వెల్నెస్ రూమ్ ప్లే గ్రౌండ్,ను పరిశీలించారు,బాలికల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.సివేజ్ సమస్యను,అడిషనల్ వాష్ రూమ్ ల గురించి సంబంధిత డి ఈ కి తెలియజేసి సమస్య పరిష్కరిస్తామన్నారు.పదవ తరగతి విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు,సోషల్ సబ్జెక్ట్ సంబంధించిన ప్రశ్నలు అడిగారు, సమాధానాలు చెప్పిన విద్యార్థినులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ .శ్రీనివాస్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ ఇందుమతి మరియు ఇన్చార్జ్ రాజకుమారి ,ఇతర ఉపాధ్యాయులు మరియు సిఆర్పి రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా బస్తాల పంపిణీ..



**నిజాం పేట సెప్టెంబర్ 16(మన వార్తా ప్రతినిధి)** నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో మంగళవారం గ్రామానికి 540 యూరియా బస్తాల లోడ్ రావడంతో గ్రామస్తులకు రేషన్ కార్డు ద్వారా ఒక్కో రైతుకు ఒక్కో యూరియా బస్తాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు దయాకర్ మాట్లాడుతూ యూరియా కొరతా నేపథ్యంలో గ్రామంలో రేషన్ కార్డు ద్వారా యూరియా బస్తాలను రైతులకు అందించామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంతమైన వాతావరణంలో రైతులకు యూరియా బస్తాలను తీసుకెళ్తున్నారని తెలిపారు. అలాగే గతంలో గ్రామానికి సొసైటీ సబ్ సెంటర్ ఉండేదని కొన్ని అనివార్య కారణాల వల్ల మూసివేయడం జరిగిందని మళ్లీ సబ్ సెంటర్ ను పున: ప్రారంభించుకొని రైతులకు యూరియా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,సొసైటీ సీఈఓ గోపాల్ రెడ్డి, సిద్ధ రాములు, ముత్యాల మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజేందర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేపాక గ్రామంలో కొత్త సూచిక బోర్డు ఏర్పాటు...




**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 16 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని రేపాక గ్రామం శివారులో ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త సూచిక బోర్డు ఏర్పాటు చేశారు.రేపాక నుండి కిష్టాపూర్,గుండారం,బెజ్జంకి,సిద్దిపేట,అనంతగిరి,ఇల్లంతకుంట వంటి పలు గ్రామాలకు వెళ్లే మార్గాలను తెలియక అనేకమంది కొత్త వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని గమనించిన మాజీ ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన స్వంత ఖర్చుతో సూచిక బోర్డును సోమవారం ఏర్పాటు చేశారు.రేపాక రామాలయం "హైదరాబాద్ వెళ్లే బస్టాప్ వద్ద"ఈ బోర్డు ఏర్పాటు చేసి,గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి ప్రవీణ్,ఎట్ల ఐలయ్య,కూన మారుతి,సందవేని బాలయ్య,పండుగ లచ్చయ్య,నర్ర నవీన్,కూన సంతు,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన సుమలత మల్లేశం మాట్లాడుతూ గ్రామ ప్రజలకు,ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేయడం అవసరం అని తెలిపారు.రేపాకలో మరో మూడు ప్రదేశాల్లో..రేపాక బాండ్,అంబేద్కర్ భవన్ వద్ద మరియు మరొక ప్రాంతంలో..త్వరలోనే కొత్త సూచిక బోర్డులను కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ కు బిజెపి గజ్వేల్ మండలం శాఖ తరపున ఘన సన్మానం



**గజ్వేల్ సెప్టెంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం వారిని గజ్వేల్ ఐఓసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ గజ్వేల్ మండల అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్, గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి బారు అరవింద్, ఉపాధ్యక్షులు భినమైన ప్రభాకర్, శాతం స్వామి, మండల నాయకులు మురాడి లక్ష్మణ్, గడ్డం నవీన్, పొట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ప్రజలకు విశేష సేవలు అందిస్తూ ప్రభుత్వ అధికారిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాం.

## ప్లాస్టిక్ మారకద్రవ్యాలను ఉపయోగించకూడదు





**హసన్ పర్తి సెప్టెంబర్ 16(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హసన్పర్తి మండలం 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాల హసన్పర్తి యందు అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం సెప్టెంబర్ 16 2025 కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఓజోన్ పొర పరిరక్షణ ఆవశ్యకతపై కరపత్రంలను విడుదల చేయడం జరిగినది ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమస్త జీవరాశుల మనుగడకు అనుకూలమైన వాతావరణమును భూగోళానికి ప్రకృతి ప్రసాదించిన వరం అటువంటి వాతావరణాన్ని మానవుని ఆధునిక భోగలాలస జీవితాల కోసం కలుషితం చేస్తున్నామని తద్వారా వాతావరణంలో క్లోరోఫ్లోరో కార్బన్లు పెరిగి వాతావరణానికి గొడుగు లాగా రక్షణ కల్పిస్తూ మనందరి మనుగడకు మూలాధారమైన ఓజోన్ పొరాకు రంధ్రం పడి సూర్య రష్మి నుండి వచ్చే అల్ట్రా వైలెట్ కిరణాలు వాతావరణంలో కలిసి భూమిపై నివసించే జీవరాశుల యొక్క మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్నదని తెలిపినారు వాతావరణం కాలుష్యానికి దారి తీసే రిఫ్రిజిరేటర్లు ఎయిర్ కండిషన్లో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు క్లోరోఫ్లోరో కార్బన్లు విడుదల చేసి ఓజోన్ పొరను నాశనం చేస్తున్నాయి మనదేశంలో విచ్చలవిడిగా వాడుతున్న ప్లాస్టిక్ పదార్థాల వల్ల 10 లక్షల మరణాలు ప్రతి సంవత్సరం సంభవిస్తున్నాయని 55 లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను తగలబెట్టడం 35 లక్షల టన్నుల ప్లాస్టిక్ సీసాలు కవర్లను భూమి నీటిలో వేయడం ద్వారా వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడానికి దోహదం చేస్తున్నాయి మొట్టమొదటిసారిగా 1985 సంవత్సరంలో బ్రిటిష్ శాస్త్రవేత్తలు ఓజోన్ పొరకు రంధ్రాన్ని కనిపెట్టారని ఈ ఓజోన్ పొర రంధ్రం ఏర్పడితే సమస్త జీవరాసులకు ప్రమాదమని ఐక్యరాజ్యసమితి 1994వ సంవత్సరము జనరల్ అసెంబ్లీలో తీర్మానం చేయడం ద్వారా 1995 సెప్టెంబర్ 16 నుండి అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం జరుపుకుంటున్నామని 1987 సెప్టెంబర్ 16న మాంట్రియల్ లో జరిగిన సమావేశంలో ఓజోన్ పొర పరిరక్షణకు ప్రపంచ దేశాలన్నీ సంతకాలు చేయడం ద్వారా ఓజోన్ పొర ప్రాముఖ్యతను గుర్తించడం జరిగినదని తెలిపినారు సెప్టెంబర్ 16,2025 థీమ్ ఓజోన్ ఫర్ లైఫ్ ఈ అంశం మన గ్రహానికి భర్తీ చేయలేని కవచంగా ఓజోన్ పొర యొక్క నిరంతర ప్రాముఖ్యతను తెలియజేస్తుంది మరియు మాంట్రియల్ ప్రోటోకాల్ యొక్క ప్రపంచ విజయం మరియు భవిష్యత్తు సామర్థ్యాన్ని జరుపుకుంటుంది ప్రపంచ ఓజోన్ దినోత్సవం నాడు పర్యావరణ అనుకూల కావున మనందరం కూడా ఓజోన్ పొర పరిరక్షణకు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్లాస్టిక్ పదార్థాలను నిత్యజీవితంలో వినియోగించకూడదని విరివిగా చెట్లను నాటి పరిరక్షించాలని విద్యార్థులను కోరినారు అదేవిధంగా మన పాఠశాల ఎన్జిసి యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణకు వన మహోత్సవ కార్యక్రమం ద్వారా ప్రతి సంవత్సరం ఉచితంగా మొక్కలు పంపిణీ చేసి వాటిని సంరక్షించడం మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేయడం.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ పి వెంకటేశ్వర్లు ఈ ప్రవీణ్ వి అచ్యుత్ రెడ్డి రాధా కుమారి సబిహా అరుణ సుచిత్ర సంధ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టులు ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందించాలి




**మన వార్త సెప్టెంబర్ 15 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)** కమ్యూనిస్టులు సమాజంలో అంతర్భాగమని వారి పోరాట ఫలితంగానే అనేక సంస్కరణలు అనేక పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అందువల్ల వారు ప్రభుత్వానికి నిర్మాణాత్మక సహకారం అందించాలని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం కోదాడలోని కాశి నాథం ఫంక్షన్ హాల్ లో జరిగిన మాజీ పార్లమెంటు సభ్యుడు దివంగత సిపిఐ అగ్రనాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక ఎత్తిపోతల పథకాలనునిర్వహించాలని దశాబ్దాల తరబడి కమ్యూనిస్టులు చేస్తున్న పోరాట ఫలితంగానే జిల్లావ్యాప్తంగా అనేక లిఫ్టు పథకాలు రైతాంగానికి అందుబాటులోకి వచ్చాయని ఇవ్వాళ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులపై భారం పడకుండా ప్రభుత్వమే లిఫ్టులు నిర్వహిస్తుందని ఆయన గుర్తు చేశాం.కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలు తనకు రెండు కళ్లలాంటిమని వాటి అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర లోనేఈరెండునియోజకవర్గాలని అభివృద్ధి పదంలో ముందు ఉంచుతానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు.సిపిఐ పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు మునుగోడు మాజీశాసన సభ్యులు సూర్యాపేట జిల్లా సిపిఐ ఇన్చార్జి పల్లా వెంకటరెడ్డిమాట్లాడుతూ... సురవరం సుధాకర్ రెడ్డి గారి జీవితం అత్యంత ఆదర్శనీయమని ఆయన ఆదర్శకమ్యూనిస్టు అని తన యావత్ జీవితం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధి కోసం అంకితం చేశాడని పేదమధ్యతరగతి ప్రజల కోసం రైతాంగం వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం తప్పించేవారని ఆయన మననం చేసుకున్నారు.ఈ సమావేశానికి జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికట్టు సత్యం,గన్నా చంద్రశేఖర్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ బొమ్మగాని ప్రభాకర్,మేకలశ్రీనివాసరావు, బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, డి ధనుంజయ నాయుడు, పుస్తెల సృజన ,మండల వెంకటేశ్వర్లు సాయబెల్లి, యల్లావుల రాములు, పుస్తెల నారాయణరెడ్డి కంబాల శ్రీనివాస్ ,గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి ,బద్దం భద్ర రెడ్డి, అల్తాఫ్హుస్సేన్ ,ఎస్.కె లతీఫ్ పాల్గొన్నారు.

## మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



**–వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య అన్నారు..**

**హనుమకొండ సెప్టెంబర్ 16(మనవార్త ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో మహిళా సాధికారతపై పార్లమెంటరీ కమిటీ పివోఎస్ హెచ్ చట్టం అమలు,2013 అనే అంశంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్,బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు సెంట్రల్ బ్యాంక్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పోష్ చట్టంపై మహిళలందరూ అవగాహన కలిగి ఉండాలి సూచించారు.పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురి కాకుండా అన్ని జిల్లాలో పోష్ చట్టం -2013 ను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. మహిళలు పని చేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని అన్నారు.పది మందికి పైగా మహిళలు పని చేసే సంస్థలలో కమిటీ ఏర్పాటు చేయాలనీ సూచించారు.ప్రతీ మూడు నెలలకు ఒకసారి కమిటీ సమావేశం నిర్వహించాలని, ఫిర్యాదులు ఏమైనా ఉంటే విచారణ జరిపి నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు పని ప్రదేశాలలో ఎక్కువగా లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని,పోష్ చట్టం ద్వారా వేధింపులకు గురి చేసే వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా చేయవచ్చని అన్నారు.పని ప్రదేశంలో మహిళలకు భద్రత ఉండటం అనేది చాలా ముఖ్యమని అయితే చాలా మంది స్త్రీలు భయంతో కొన్ని విషయాల్లో వెనకడుగు వేస్తారని తెలిపారు. కానీ వారికి ఆయుధంలా పనిచేసే కొన్ని చట్టాలు ఉన్నాయి.అందులో ఒకటి పోష్ చట్టం-2013 అని తెలిపారు.

## డబుల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు మంజూరు



**మల్యాల, సెప్టెంబర్ 16(మన వార్త ప్రతినిధి)** చొప్పదండి నియోజకవర్గంలోని ఆర్నకొండ నుంచి మల్యాల వరకు పలు మండలాలను కలుపుతూ డబల్ రోడ్డు నిర్మాణానికి 50 కోట్లు మంజూరు చేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో గాజుల మల్లేశం, జనగాం రాములు, తాటిపాముల అంజన్న, బండారి రాజు, నీలం రవి, గాండ్ల మల్లేశం, రమ తదితరులు ఉన్నారు.

## అభివృధి కార్యక్రమంలో పాల్గొన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల సెప్టెంబర్ 16:మన వార్త ప్రతినిధి** చేవెళ్ల మండలం పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య అభివృద్ధి,ప్రజా సంక్షేమాలే ప్రభుత్వ ధ్యేయం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు,అనంతరం ముడిమ్యాల గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్స్, బెల్ట్స్, షూజ్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గూడ బాబు



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి ):** మాల మహానాడు జిల్లా నూతన కమిటీని జిల్లా కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడిగా నీరటి శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని రేపాక గ్రామానికి చెందిన గూడ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నవంబర్ 26న జాతీయ మాల మహానాడు చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు నాలుక సత్యం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య,రాష్ట్ర కార్యదర్శి రొడ్డ రాంచెంద్రం,జేఏసీ చేర్మెన్ తుంగ శివరాజు,వేములవాడ నియోజక వర్గ ఇంచార్జ్ బత్తుల కామలాకర్,సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఎడ్ల రాజు కుమార్,జిల్లా నాయకులు,దామెర నర్సయ్య,రాక్యం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదాల కన్నా-సహాయం చేసే చేతులు మిన్న



**కల్వకుర్తి.సెప్టెంబర్ 16 మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండల కేంద్రంలోనిగత చుక్కాపూర్ గ్రామంలో ఏ ఒక్కరు మరణించిన వారి కుటుంబానికి తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించడంలో భాగంగా 14/09/2025 రోజున మరణించిన సాటు అంజయ్య మరణ వార్త తెలుసుకున్న గౌరీ జువెలర్స్ ఏమి రెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు ఆర్ఎన్ఆర్ డెవలపర్స్ వేమిరెడ్డి పాండురంగ రెడ్డి వాళ్ళ తల్లిదండ్రులు కీర్తిశేషులు ఏమిరెడ్డి సుదర్శనమ్మ అల్వాల్ రెడ్డి మరియు ఏమి రెడ్డి భారతమ్మ మాధవరెడ్డి జ్ఞాపకార్థం ఇద్దరు కలిపి 5000మృతుడి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది అలాగే తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు స్థానిక మాజీ సర్పంచ్ దాసరి కిష్టమ్మ 1000 మొత్తం 9000రూపాయలను మృతుడి కుమారుడు యాదయ్యకు అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ జక్కు శ్రీనివాస్ రెడ్డి, కడారి యాదయ్య, కడారి పర్వతాలు.కాలూరి రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ :ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్...

**-డిగ్రీ పాసైన అభ్యర్థులు సెప్టెంబర్ 20 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి...**



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 16 (మన వార్త )** టాస్క్ రీజనల్ సెంటర్లో పలు టెక్నికల్ కోర్సులకు శిక్షణ అందిస్తున్నామని ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోహౌ గ్రంథాలయ కార్యాలయం లో ఉన్న టాస్క్ రీజనల్ సెంటర్ నందు పలు టెక్నికల్ కోర్సులకు ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.హౌ లిజావా వెబ్ డెవలప్మెంట్ పైతాన్ సి ,సి ౦౦ ,హెచ్ టి ఎం ఎల్ , సి ఎస్ ఎస్ ,జావా స్క్రిప్ట్, టాలీ విత్ జిఎస్టి, ఆప్టిట్యూడ్ రీజనింగ్ సాఫ్ట్ స్కిల్స్ పై కోచింగ్ అందిస్తామని తెలిపారు.జిల్లాలో ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు సెప్టెంబర్హౌ20 లోపు టాస్క్ సెంటర్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని , లిటాస్క్ నందు శిక్షణ పొందిన అభ్యర్థులకు మంచి ప్యాకేజీలతో ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని నిరుద్యోగులు ఈహౌ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు 7075522671, 9533308928 నెంబర్ నందు సంప్రదించాలని ఆయనహౌ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):** ఇల్లందకుంట దేవాలయంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఉట్టి కొట్టుట స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.భక్తులు గ్రామ ప్రజలు తిలకించి తరించారు.ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులు మన అందరి పైన ఎల్లవేళలా ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రామ్ స్వరన్ రెడ్డి, ధర్మకర్తలు పరమేష్, గోపాల్ రెడ్డి, కిషన్ రెడ్డి ,మల్లేష్, జూనియర్ అసిస్టెంట్ మోహన్ ,మల్లారెడ్డి ఆలయ అర్చకులు దేవస్థాన సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించరాదు



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ - 16 ( మన వార్త ప్రతినిధి )** ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవల తీరుపై ఆసుపత్రికి వచ్చిన రోగులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని, సిబ్బంది సమయపాలన ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అందుబాటులో లేని సిబ్బంది పట్ల తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.గ్యాస్ స్టవ్ పైనే మధ్యాహ్న భోజనం తయారుచేయాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తనిఖీలో కలెక్టర్ పెద్దలింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఎంత మంది ఉపాధ్యాయులు ఉన్నారు? అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.తరగతి గదులను సందర్శించి, ఎన్ని ఎల్ఈడీ ప్యానెల్స్ వివరాలను ఆరా తీశారు. తప్పనిసరిగా మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌలపై మాత్రమే తయారు చేయాలని ఆదేశించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధించాలని తెలిపారు.

## వార్డులోని సమస్యల పరిష్కరించాలి..



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):** కృష్ణా కాలనీ 27 వ వార్డు లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సామాజిక కార్యకర్త గాజంగి.వీరన్న కాలని వాసులతో కలిసి మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం చేశారు. వార్డ్ సమస్యలు కనకయ్య మేస్త్రీ ఇంటి ముందు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నది,ఇంతక ముందు ఉన్న పాత మురికికాలువ శిథిలం కావడం జరిగింది.కనకయ్య మేస్త్రీ ఇంటిదగ్గర నుండి గాజంగి. వీరన్న ఇంటి వరకు ఇరువైపుల రెండు కొత్త డ్రైనేజీ లు నిర్మించాలని, కాలానికి 2021 లో మిషన్ భగీరథ నీటి కనెక్షన్ ఇచ్చారు,కాని 2019 నుండి నల్ల బిల్లులు వసూలు చేస్తున్నారని కాలని లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ను కోరారు.కమిషనర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కురిమిండ్ల.కనకయ్య మేస్త్రీ,మూల.హరీష్,చందనాల.జయరాములు,అశోక్,వెంకటేష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నాలుగు వారాల నుండి వాటర్ రాకనానాఇబ్బందులు పడుతున్న ఇంద్రానగర్ కాలనీవాసులు



**కల్వకుర్తి.సెప్టెంబర్16.మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ 20వ వార్డు లో నాలుగు వారాల నుండి మిషన్ భగీరథ వాటర్ రావడం లేదని చిన్నపిల్లలకు వృద్ధులకు చాలా ఇబ్బంది అవుతుందని నీళ్లు రాకపోవడంతో నాగర్ కర్నూల్ రోడ్ లో ఉన్న వాటర్ ట్యాంక్ దగ్గర నల్ల ద్వారా నీళ్లు రావడంతో అక్కడికి వెళ్లి పట్టుకుని తమ ఇండ్లకు వెళ్తున్నామని వాటర్ ట్యాంకులు ఇంద్రానగర్ కాలనీలోకి వస్తున్నాయి కానీ ఉన్నవారి ఇంటికి రెండు ట్రిప్పుల వాటర్ ట్యాంక్ నీళు వేస్తున్నారని కటిక పేద ప్రజలకు వాటర్ ట్యాంకుల ద్వారా వచ్చే నీరు అందడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ వాటర్ వచ్చే విధంగా చూడాలని కాలనీవాసులు అంటున్నారు.

### జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్ బంగారు, వెండి ఫతకాలు సాధించిన

## వేములవాడ లిటిల్ స్టార్ స్కూల్ మరియు హన్మాజీపేట విద్యార్థులు




**వేములవాడ సెప్టెంబర్ 16 ( మన వార్త ప్రతినిధి )** సెప్టెంబర్ 14వ తేదీన హైదరాబాద్ బోడుప్పల్ లో నీ బొమ్మక్ బాలయ్య గార్డెన్స్ లో జరిగిన 29వ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నవెంట్, విక్టరీ షోటాకన్ కరాటే అసోసియేషన్ ఇండియాలో వేములవాడ మరియు హనుమాజీపేట కు చెందిన 20 మంది విద్యార్థులు పాల్గొని వివిధ పథకాలు సాధించారు. వేములవాడ లిటిల్ స్టార్ స్కూల్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు శ్రీకర్ మరియు ఆదిత్య చరణ్ వెండి ఫతకాలు మరియు హనుమాజీపేట జిల్లా పరిషత్ హై స్కూల్ కి చెందిన 18 మంది విద్యార్థులు శివకుమార్ మరియు వర్షిత బంగారు పతకాలు తపస్వి,భవ్యశ్రీ, స్నేహిత,నిపుణశ్రీ వెండి పాతకాలు ధరణి, నైమిశా,గ్రీష్మ,శ్రీవల్లి,గీతిక ప్రియ,మనస్విని,శృతిక, శరణ్య,నందిత,వైష్ణవి,లక్ష్మి తనుజ కాంస్య పతకాలు సాధించారు వీరి యొక్క కరాటే శిక్షకుడు అబ్దుల్ మన్నాన్ శిష్యుడు కనికరపు రాజశేఖర్ కావున విద్యార్థుల ప్రతిభకు ప్రధానోపాధ్యాయులు హనుమాజీపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ శ్రీకాంత్ మరియు వేములవాడ లిటిల్ స్టార్ స్కూల్ బొంగుని శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

## ఓటర్ జాబితా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్.) కట్టుదిట్టంగా నిర్వహించాలి



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్-16 ( మన వార్త ప్రతినిధి)** జిల్లాలో ఓటర్ జాబితా స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎన్.ఐ.ఆర్) కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు.స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ 2002 ఎస్.ఐ.ఆర్ ఓటర్ జాబితా తో తాజా ఓటరు జాబితాను కంపేర్ చేసుకుని కామన్ గా ఉన్న పేర్లు పక్కన పెట్టాలని అన్నారు. తదుపరి రోజులలో 2002 తర్వాత కొత్తగా ఓటరు నమోదు చేసుకున్న ప్రతి ఓటరు వివరాలు క్షేత్రస్థాయిలో వెరిఫై చేయాల్సి ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధి, ప్రస్తుత పోలింగ్ కేంద్రాల పరిధి మ్యాచ్ చేసుకుంటూ ఓటరు జాబితా వెరిఫై చేయాలని, ఈ ప్రక్రియను కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్ అంటామని అన్నారు. వేములవాడ సంబంధించి కంట్రోల్ టేబుల్ మ్యాపింగ్ పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు.2002 లో జరిపిన ఎస్.ఐ.ఆర్ తరువాత ఓటు హక్కు సంక్రమించిన ప్రతి ఒక్కరి వివరాలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు, దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేశామని అన్నారు.40 సంవత్సరాల కంటే ఎక్కువ వయసున్న ఓటర్ల జాబితా వెరిఫై చేయాల్సిన అవసరం ఉండదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ప్రతి బూత్ పరిధిలో మిగిలిన ప్రతి ఒక్క ఎంట్రీ క్షేత్రస్థాయిలో ధ్రువీకరణ చేసేలా చూడాలని అన్నారు. సెప్టెంబర్ 22 లోపు పాత జాబితా తో కంపేర్ చేసుకుంటు ధ్రువీకరించాల్సిన ఓటర్ జాబితాను సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదరపు కలెక్టర్ రెవెన్యూ జి నగేష్ సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాబాయి అన్ని మండలాల్లో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొనగంటి సంపత్ కుమార్ కు సన్మానం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి)**
పొనగంటి సంపత్ కుమార్ మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శిగా నియామకాన్ని హర్షం వ్యక్తం చేస్తూ గ్రామస్థులు మోత్కులగుడెంలోని హనుమాన్ దేవాలయం లో సన్మానం చేశారు.

## తల్లి కూతురు అదృశ్యం..భర్త పిర్యాదు...



**మొయినాబాద్ సెప్టెంబర్ 16:మన వార్త ప్రతినిధి**
తల్లి కూతురు అదృశ్యమైన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన గుగ్లోత్ మోహన్ నాయక్ వయస్సు (29) వృత్తి నగరంలోని ప్రైవేట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అతని భార్య గుగ్లోత్ సునీత వయస్సు (25) తన కూతురు మీనాక్షి వయస్సు(10) 13-09-2025 నాడు ఉదయం తన భర్తతో చిన్న గొడవ జరగడంతో మనస్థాపంతో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా తన కూతురు మీనాక్షిని తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయింది. తిరిగి ఇంటికి రాలేదు. తన భార్య కూతురి కోసం అన్ని ప్రదేశాలలో వెతికిన బంధువులకు కూడా ఫోన్ చేసి తెలుసుకున్న ఆచూకీ లభించలేదు . దీంతో ఆమె భర్త గుగ్లోత్ మోహన్ నాయక్ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసాడు. భర్త పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు..

## చెన్నై కి తరలి వెళ్లిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు

**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**
ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్స్ ఫెడరేషన్(ఏఐఆర్ఆర్ఎఫ్) ఆధ్వర్యంలో రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు చెన్నైకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 17 18 వ తేదీ లలో చెన్నైలో 60వ వార్షిక సర్వసభ్య సమావేశం కలదని,భారతీయ రైల్వేలలో డిజిటలైజేషన్ %ఁ% పరివర్తనపై 2వ జాతీయ సమావేశం ఉందని తెలిపారు. అలాగే వారి న్యాయమైన డిమాండ్లు 8వ వేతన కమిషన్‌ను వెంటనే నియమించాలి అని,పెన్షన్ నిబంధనల స్క్రాప్ చెల్లుబాటు 2025, అలాగే12 సంవత్సరాల తర్వాత ప్రయాణ పునరుద్ధరణ,రైల్వే ఆసుపత్రి సౌకర్యాలను బలోపేతం చేయడం,18 నెలల బకాయిలు చెల్లించాలని వారు కోరారు. డివిజనల్ అధ్యక్షుడు డాక్టర్ జి ఎస్ బాబురావు. డివిజనల్ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు. డివిజనల్ ట్రెజరర్ డి రాజేశ్వర్. డివిజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె సంగమయ్య. లతోపాటు అన్ని శాఖల ఆఫీస్ బేరర్లు దాదాపు 65 మంది డెలిగేట్లు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

## చిలుకూరు బాలాజీ ఆలయంలో ఘనంగా ఉట్ల పండుగ



**మొయినాబాద్ సెప్టెంబర్ 16:మన వార్త ప్రతినిధి** చిలుకూరు బాలాజీ ఆలయంలో ఘనంగా ఉట్ల పండుగ నిర్వహించారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయం లో అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా ఉట్ల పండుగ నిర్వహించారు. మంగళవారం చిలుకూరు బాలాజీ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని చిలుకూరులో సాంప్రదాయ బరితంగా ఉట్ల పండుగ ఘనంగా నిర్వహిస్తారు. భక్తి ఉత్సవం సమాజ ఐక్యతను కలగలిపే ఈ పండగ ద్వారా చిలుకూరు ఆధ్యాత్మికతతో నిండిపోయింది. పవిత్రమైన చిలుకూరు బాలాజీ దేవాలయంలో ఈ వేడుకకు పరిసర గ్రామాల నుంచి భక్తులు కుటుంబాలు హర్షద్వనాలతో ప్రాంతం మొత్తం శ్రీనివాసుని లీలలకు ప్రాణం పోసినట్లు అనిపించింది. ఉట్ల పండుగ అంటే కేవలం ఉట్టి పగలకొట్టడం కాదు అదివర్ణ కుల తరగతుల మధ్య ఉన్న భిన్నత్వాలను తొలగించడం ఈ పండగ మనందర్నీ శ్రీకృష్ణుని చమత్కారమైన శక్తివంతమైన పరమాత్మతో ఐకతను ప్రతిబింబించే ఒక అనుభూతిగా మారుతుంది.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి..




**-వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదేలు కుమార్...**
**జమ్మికుంట, సెప్టెంబర్ 16( మన వార్త ప్రతినిధి):**
జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ ఓదేలు కుమార్ అధ్యక్షతన రోడ్డు భద్రత ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రోడ్డు నియమ నిబందనలు పాటించాలన్నారు, బాధ్యాయుతంగా వాహనాలను నడపాలన్నారు. ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలన్నారు.వాహానాల అతివేగ ప్రయాణం ప్రమాదకరం అని అన్నారు హెల్మెంట్, సీటు బెల్ట్ లను ధరించాలన్నారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థులచే రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ గణేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎంబాడి రవి, లోఖండే రవిందర్, అధ్యాపకులు డాక్టర్ శ్యామల, ఉమాకిరణ్ , పి. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ రవిప్రకాష్, శివకృష్ణ విద్యార్థులు,వాలంటీర్లు తదితరులు పాల్గోన్నారు.

## పెన్షన్లు పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటాం



**హసన్ పర్తి సెప్టెంబర్ 16(మనవార్త ప్రతినిధి):**పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్దారుల హక్కుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో. ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ పి రాష్ట్ర కమిటీ నాయకులు హసన్ పర్తి మండల ఇన్చార్జి ఆరేపల్లి పవన్ మాదిగ అధ్యక్షతన హనుమకొండ జిల్లా లోని హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీనీ నెరవేర్చే వరకు వికలాంగులకు 6000 పెన్షన్.చేయూత పెన్షన్ దారులకు 4000 పెన్షన్ పెంచే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం చేస్తూనే ఉంటామని హెచ్చరించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఇరవై నెలలు గడుస్తున్నా కూడా పెన్షన్ల మీద ఒక్క మాట కూడా మాట్లాడకుండా 45 లక్షల మంది పెన్షన్ దారులను మరియు కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న10 లక్షల మందిని రేవంత్ రెడ్డి మోసం చేశారని మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి అర్హుడు కాదని ఆయన హామీలు ఎన్నికల ముందు ఒక మాట ఎన్నిక అయిన తర్వాత ఒక మాటగా అబద్ధాల ముఖ్యమంత్రిగా చరిత్రలో రేవంత్ రెడ్డి నిలిచిపోతారని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యచరణలో భాగంగా ఈరోజు హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని వికలాంగులు మరియు చేయూత పెన్షన్ తీసుకునే వేలాది మందితో పెన్షన్ దారులతో ముట్టడించామని తెలిపారు ఈ పోరాటం ఇంతటితో ఆగిపోదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకునే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు.వేలాదిమంది పెన్షన్దారులు రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తున్న కూడా రేవంత్ రెడ్డి నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన వైఖరి మార్చుకొని మానవత కోణంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు లేనిపక్షంలో ఈనెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల ముందు నిరవధిక దీక్ష ధర్నా కొనసాగిస్తామని హెచ్చరించారు మరియు పెన్షన్లు పెంచకుండా మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై రానున్న స్థానిక ఎన్నికలలో పెన్షన్దారులు ఓటుతో తిరగబడతారని రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఒక్క పెన్షన్ దారుడు కూడా కాంగ్రెస్కు అనుకూలంగా కోట్లు వేయరని హెచ్చరించారు ఇప్పటికైన ముఖ్యమంత్రి మొండి వైఖరి విడిచిపెట్టి 45 లక్షల మంది వికలాంగులకు మరియు చేయూత పెన్షన్ దారులకు పెన్షన్లు పెంచి ఇవ్వాలని మరియు కొత్తగా పెన్షన్ కు దరఖాస్తు చేసుకున్నా పది లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఇంకా ముఖ్యమంత్రి పండి వైఖరితో ఉంటే రాబోయే రోజులలో 55 లక్షల మంది పెన్షన్ దారులను ఏకం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండంగా మారుస్తామని హెచ్చరించారు . అనంతరం మండల తహసిల్దార్ కి కలిసి పెన్షన్లు పెంచే విధంగా నూతన పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో.ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి హసన్ పర్తి మండల కో ఇన్చార్జి రాజారపు బిక్షపతి మాదిగ. ఒంటరి మహిళ సంఘం మండల అధ్యక్షురాలు, ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ మండల కమిటీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 16 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని పలు గ్రామల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం రోజు పర్యటించారు. మండలంలోని పలు గ్రామాల్లో సిసిరోడ్లు , ప్రహారి గోడ నిర్మాణానికి శంకుస్థాపనలు , అదనపు గదులు , గౌడ్ సంఘం భవనాలను ప్రారంభించడం జరిగింది. అలాగే సింగారం , కుర్రారం గ్రామాలలో వాటర్ ప్లాంట్ లను ప్రారంభించిన తర్వాత నేమిల గ్రామంలో సీసీ రోడ్లు , ప్రభుత్వ పాటశాలలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అటునుంచి నేరుగా దూది వెంకటాపురం గ్రామానికి చేరుకొని గౌడ సంఘ భవనం , ప్రభుత్వ పాఠశాలలో ప్రహారి గోడ నిర్మాణానికి శంకుస్థాపన ,అదనపు గదుల నిర్మాణాలను ప్రారంభించారు. రఘునాథపురం గ్రామంలో అంగన్వాడి భవనం , బసంతపురం , నర్సపురం , బేగం పేట గ్రామాలలో సిసి రోడ్లలను శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇది నీరు కాదు అమృతం...



ప్రతి ఇంటి వంటగదిలో ఉండే జీలకర్ర కేవలం ఆహారానికి రుచిని మాత్రమే కాదు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఒక చిన్న చిట్కాతో అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చు. ప్రతిరోజూ మనం ఎదుర్కొనే అజీర్తి, గ్యాస్, బరువు పెరగడం వంటి సమస్యలకు జీలకర్ర నీరు ఒక అద్భుతమైన ఔషధం. సాధారణంగా భారతీయ వంటగదిలో ఉండే జీలకర్రలో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. క్రమం తప్పకుండా జీలకర్ర నీరు తాగితే అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి చాలా మంచివి. జీర్ణ వ్యవస్థ ను ఇది మెరుగుపరుస్తుంది. అజీర్తి, గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. జీవక్రియను వేగవంతం చేసి, కొవ్వును కరిగించడంలో కూడా ఇది సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి ఎంపిక. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా ఇది ప్రభావం చూపుతుంది. రోజువారీ జీవితంలో ఎదురయ్యే కొన్ని చిన్న ఆరోగ్య సమస్యలకు జీలకర్ర నీరు తక్షణ పరిష్కారం ఇస్తుంది. భోజనం తర్వాత ఒక గ్లాసు జీలకర్ర నీరు తాగితే అజీర్తి తగ్గుతుంది. శరీరంలో వేడి ఎక్కువగా ఉన్నవారు ఉదయం ఖాళీ కడుపుతో ఈ నీరు తాగితే చలువ చేస్తుంది. నిద్రలేమి సమస్య ఉంటే, రాత్రి పడుకునే ముందు తాగితే మంచి నిద్ర పడుతుంది. దగ్గు, జలుబుతో బాధపడేవారు, కొద్దిగా వేడి చేసిన జీలకర్ర నీరు తాగితే చాలా మంచిది. దీనిలో ఉండే గుణాలు శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మలబద్ధకం సమస్యకు కూడా ఇది ఒక మంచి పరిష్కారం. జీలకర్రలో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. కాబట్టి రోజువారీ అలవాటుగా జీలకర్ర నీరు తీసుకోవడం ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం.

# మీనా ఆవేదన...



90వ దశకంలో దక్షిణాది సినీ ప్రేక్షకులను ఒక ఊపు ఊపిన కథానాయిక.. మీనా. ఇటు తెలుగులో, అటు తమిళంలో ఆమె అప్పటి టాప్ స్టార్లందరితోనూ సినిమాలు చేశారు. స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. కెరీర్లో బిజీగా ఉండగానే ఆమె విద్యాసాగర్ అనే వ్యాపారవేత్తను పెళ్లి చేసుకుని వ్యక్తిగత జీవితంలో స్థిరపడ్డారు. వీరికి ఓ అమ్మాయి పుట్టింది. తన పేరు.. నైనిక. తమిళ బ్లాక్‌బస్టర్ మూవీ 'తెరి'లో ఆ పాప కీలక పాత్ర పోషించింది. ఐతే మూడేళ్ల కిందట మీనా కుటుంబంలో పెను విషాదం చోటు చేసుకుంది. అనారోగ్యంతో ఆమె భర్త చనిపోయారు. ఐతే భర్త చనిపోయిన కొన్ని రోజులకే తాను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు వార్తలు రావడం.. ఆ తర్వాత కూడా అవి కొనసాగడం తనకు తీవ్ర మనోవేదన కలిగించినట్లు మీనా చెప్పారు. జీ తెలుగు కోసం సీనియర్ నటుడు జగపతిబాబు నిర్వహిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొన్న మీనా.. ఈ విషయమై మాట్లాడారు. "నేను నటిగా బిజీగా ఉండగానే పెళ్లి చేసుకున్నా. ఐతే దురదృష్టవశాత్తూ నా భర్త 2022లో చనిపోయారు. ఆయన చనిపోయిన వారానికే నేను రెండో పెళ్లి చేసుకుంటున్నట్లు మీడియాలో, సోషల్ మీడియాలో రాశారు. వాళ్లకు కుటుంబాలు ఉండవా, ఇలా రాస్తున్నారేంటి అని చాలా బాధ పడ్డాను. ఆ తర్వాత ఏ నటుడు విడాకులు తీసుకున్నా.. నాతో పెళ్లి అని రాసేవారు. అలాంటి వార్తలు చూసి అసహ్యం పుట్టింది" అని మీనా ఆవేదనగా మాట్లాడారు. తన కెరీర్ ఆరంభంలో నిర్మాతల కష్టం చూసి చాలా తక్కువ పారితోషకాలకు సినిమాలు చేశానని.. కానీ ఆ సినిమాలు పెద్ద హిట్టయినా తనను పట్టించుకునేవారు కాదని మీనా చెప్పింది.

# చదరంగంలో చరిత్ర సృష్టించిన వైశాలి రమేష్ బాబు




భారతీయ చదరంగ క్రీడాకారిణి రమేష్ బాబు వైశాలి చరిత్ర సృష్టించారు. ఆమె ఫిడే గ్రాండ్ స్విస్ టోర్నమెంట్‌లో వరుసగా రెండోసారి విజేతగా నిలిచారు. ఈ టోర్నమెంట్‌ను రెండుసార్లు గెలుచుకున్న మొదటి క్రీడాకారిణిగా వైశాలి రికార్డు సృష్టించారు.తన చివరి గేమ్‌ను మాజీ మహిళల ప్రపంచ ఛాంపియన్ టాన్ ఝోంగ్ యీతో డ్రా చేసుకుని వైశాలి ఈ ఘనత సాధించారు. ఈ అద్భుతమైన విజయంతో, ఆమె ప్రతిష్టాత్మకమైన క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో తన స్థానాన్ని ఖరారు చేసుకున్నారు. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే అవకాశం పొందిన మూడవ భారత మహిళా క్రీడాకారిణిగా వైశాలి నిలిచారు. గతంలో కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ ఈ టోర్నమెంట్‌కు అర్హత సాధించారు.వైశాలి సాధించిన ఈ అరుదైన విజయానికి ప్రధాని నరేంద్ర మోడీ, ఆమె సోదరుడు, ప్రముఖ గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద అభినందనలు తెలిపారు. ప్రధాని మోడీ తన ఎక్స్ ఖాతాలో "అద్భుతమైన ఘనత. రమేష్ బాబు వైశాలికి అభినందనలు. ఆమె పట్టుదల, అంకితభావం ఆదర్శనీయం. ఆమె భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు. అదేవిధంగా, వైశాలి సోదరుడు ప్రజ్ఞానంద కూడా తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ "అక్కా, నాకు మీరు సాధించిన విజయంతో చాలా గర్వంగా ఉంది. టోర్నమెంట్ అంతటా మీరు చూపించిన ఆత్మవిశ్వాసం, సంకల్పం నిజంగా స్ఫూర్తిదాయకం" అంటూ ఆమెను కొనియాడారు.వైశాలి రికార్డు విజయం భారత చదరంగ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. ఆమె విజయం యువ క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తుంది. ఈ విజయం భారత చదరంగానికి కొత్త ఊపునిస్తుంది అనడంలో సందేహం లేదు. ఆమె పట్టుదల, నిబద్ధతతో ప్రపంచ చదరంగంలో భారత కీర్తి ప్రతిష్టలను మరింత పెంచుతుందని ఆశిద్దాం. ఇక ఓపెన్ సెక్షన్‌లో, భారత స్టార్ ఆటగాడు అర్జున్ ఎరిగైసి క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు అర్హత సాధించలేకపోయారు. తన చివరి గేమ్‌ను విన్సెంట్ కేమర్‌తో డ్రా చేసుకోవడంతో అతడు ఈ అవకాశాన్ని కోల్పోయాడు. ఓపెన్ సెక్షన్‌లో అనీష్ గిరి, జర్మన్ గ్రాండ్ మాస్టర్ మథియాస్ బ్లూబామ్ క్యాండిడేట్స్‌కు అర్హత సాధించారు.

# బెల్లంకొండ నమ్మకం నిలబడింది



విడుదలకు ముందు ప్రతి ఒక్కరూ తమ సినిమా గురించి గొప్పగా మాట్లాడేవాళ్లే. ఐతే ఆ మాటలకు, సినిమాలో ఉన్న కంటెంట్‌కు అన్నిసార్లూ పొంతన కుదరదు. అంచనాల కంటే తక్కువ ఉన్న సినిమాలే ఎక్కువగా వస్తుంటాయి. టాలీవుడ్ యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ తన కొత్త చిత్రం కిష్కింధపురి మీద ఎక్కడ లేని కాన్ఫిడెన్స్ చూపించాడు. రాక్షసుడు ను మించిన సినిమా అని.. కచ్చితంగా ఇది బ్లాక్ బస్టర్ అవుతుందని.. కిష్కింధపురి-2 కోసం ప్రేక్షకులు అడుగుతారని విడుదలకు ముందు అతను వ్యాఖ్యానించాడు. నిర్మాత కూడా ఎంతో నమ్మకంగా పెయిడ్ ప్రిమియర్స్ కూడా పెద్ద సంఖ్యలో వేశారు. అప్పుడు టాక్ బాగానే వచ్చింది. ఐతే తొలి రోజు ఈ చిత్రానికి ఆశించిన రివ్యూలు మాత్రం రాలేదు. చాలా వరకు యావరేజ్ రివ్యూలు, రేటింగ్‌లతో సరిపెట్టారు క్రిటిక్స్. టాక్ కూడా కొంచెం మిక్స్‌డ్ గా వచ్చింది. దీనికి తోడు పోటీగా వచ్చిన మిరాయ్‌కి అదిరిపోయే రివ్యూలు, టాక్ రావడంతో తొలి రోజు కిష్కింధపురి పెద్దగా డిస్కషన్లలో లేదు. ఈ నేపథ్యంలో బాక్సాఫీస్ దగ్గర కిష్కింధపురి ఏమాత్రం నిలబడుతుందో అన్న సందేహాలు కలిగాయి. కానీ రివ్యూలను, డివైడ్ టాక్‌ను జయిస్తూ ఈ సినిమా రెండో రోజు మంచి ఆక్యుపెన్సీలతో రన్ అయింది. హైదరాబాద్ సహా పెద్ద సిటీల్లో పెద్ద ఎత్తున హౌస్ ఫుల్స్ పడ్డాయి. బి, సి సెంటర్లలో బెల్లంకొండ శ్రీనివాస్‌కు ఉన్న ఫాలోయింగ్ సినిమాకు ప్లస్ అయింది. మిరాయ్ పోటీని తట్టుకుని ఈ సినిమా మంచి వసూళ్లు సాధించింది. ఆదివారం కూడా సినిమా అంచనాలను మించి పెర్ఫామ్ చేసింది. వీకెండ్లో కిష్కింధపురికి రూ.12కోట్ల మేర గ్రాస్ వసూళ్లు రావడం విశేషం. సోమవారం ఆక్యుపెన్సీలు తగ్గినా.. డ్రాప్ మరీ ఎక్కువ అయితే లేదు. సినిమా బాక్సాఫీస్ దగ్గర సక్సెస్‌ఫుల్‌గా నిలబడిందనడంలో సందేహం లేదు. ఈ సినిమాను రూ.32 కోట్ల బడ్జెట్లో రూపొందించారు. బెల్లంకొండ శ్రీనివాస్‌కు హిందీలో ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా డిజిటల రైట్స్ రూపంలోనే 80 శాతం మేర పెట్టుబడి వెనక్కి వచ్చేసింది. థియేట్రికల్ హక్కులను రూ.10 కోట్ల లోపే అమ్మారు. సినిమా బ్రేక్ ఈవెన్ కావడం, లాభాలు అందించడం ఖాయంగా కనిపిస్తోంది. మొత్తానికి కిష్కింధపురిపై బెల్లంకొండ పెట్టుకున్న నమ్మకం నిలబడిందనే చెప్పాలి.

# ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికైన



**-టీమిండియా పేసర్ మహమ్మద్ సిరాజ్..**

ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో అదరగొట్టిన టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు ఐసీసీ ప్రతిష్టాత్మక అవార్డు లభించింది. ఆగస్టు నెలకు గానూ అతడు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికయ్యాడు. ఆగస్టులో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత ప్రదర్శనకు గాను హైదరాబాదీ పేసర్‌కు ఈ అవార్డు దక్కింది. ఓవల్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఐదో టెస్టులు సిరాజ్.. అద్భుత ప్రదర్శన చేశాడు. ఓటమి తప్పదనుకున్న దశ నుంచి టీమిండియాకు సంచలన విజయం అందించాడు. ఈ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 46 ఓవర్లు బౌలింగ్ చేసిన సిరాజ్.. మొత్తంగా 9 వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్‌లో తీవ్రమైన ఒత్తిడిలోనూ అద్భుతంగా బౌలింగ్ చేసి ఫైఫర్ నమోదు చేశాడు. మొత్తంగా ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఒక్క మ్యాచ్ కూడా మిస్ కాకుండా ఐదుకు ఐదు మ్యాచ్‌లు ఆడాడు. సిరీస్‌ను 2-2తో భారత్ సమం చేయడంలో కీలకపాత్ర పోషించాడు. మొత్తంగా ఆండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో సిరాజ్ 23 వికెట్లు తీసి.. ఈ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన పేసర్‌గా చరిత్ర సృష్టించాడు. ఓవరాల్‌గా 5 టెస్ట్‌లలో కలిపి అతడు 1000కి పైగా బంతులేశాడు. ఆగస్టు నెల కోసం ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది అవార్డ్ కోసం.. న్యూజిలాండ్‌కు చెందిన మాట్ హెన్రీ, వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ జేడెన్ సీల్స్‌తో సిరాజ్ పోటీ పడ్డారు. వీరిద్దరిని వెనక్కి నెట్టి తన కెరీర్‌లో తొలిసారి ఈ అవార్డు అందుకున్నాడు. మొత్తంగా భారత్ నుంచి ఈ ఫీట్ సాధించిన 9వ ప్లేయర్‌గా నిలిచాడు. వచ్చే నెలలో వెస్టిండీస్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌లో మహమ్మద్ సిరాజ్ ఆడనున్నాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com